TG/TEL/25/A3731

# నిజం
దృష్టి తెలుగు న్యూస్

WANTED
రిపోర్టర్లు కావలెను
నిజం దృష్టి తెలుగు న్యూస్
దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని అన్ని జిల్లా కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
సెల్: 9247842354

హైదరాబాద్ | ఎడిటర్: వరుదు సుజాత | సంపుటి:-1 | సంచిక:-173 | పేజీలు:-4 | శనివారం 06-06-2026

SIMULTANEOUSLY PRINTED AT ADHILABAD I HYDERABAD |NALGONDA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | WARANGAL | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ANANTAPUR | GUNTUR| KADAPA | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM

## యుద్ధానికి ముగింపు పలుకుదాం

పుతిన్‌కు జెలెన్‌స్కీ బహిరంగ లేఖ



- యుద్ధాన్ని ముగించేందుకు నేరుగా చర్చలు జరపాలని ప్రతిపాదన
- లేఖను పుతిన్ చదివారని వెల్లడించిన క్రెమ్లిన్ ప్రతినిధి పెస్కోవ్
- చర్చలకు తాము సిద్ధంగానే ఉన్నామని రష్యా ప్రకటన
- స్విట్జర్లాండ్, టర్కీ వంటి దేశాల్లో భేటీకి జెలెన్‌స్కీ సూచన

ఉక్రెయిన్-రష్యా యుద్ధానికి ముగింపు పలికే దిశగా అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో నేరుగా చర్చలు జరిపేందుకు సిద్ధమని ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్‌స్కీ ప్రతిపాదించారు. ఈ మేరకు ఆయన పుతిన్‌కు రాసిన ఒక బహిరంగ - మిగతా 2 లో

## అమెరికా-ఇజ్రాయెల్ దాడి

ఖమేనీ మృతి చెందినప్పుడు అదే ఆఫీసులో ఇరాన్ విదేశాంగ మంత్రి!



- ఖమేనీపై దాడి జరిగినప్పుడు ఆయన కార్యాలయంలోనే ఉన్నానని చెప్పిన అబ్బాస్ అరాఘ్చి
- శిథిలాల నుంచి బయటపడ్డాక ఖమేనీ క్షేమం కోసం రెండు రోజులు ఆందోళన చెందానన్న మంత్రి
- ఫిబ్రవరి 28న అమెరికా-ఇజ్రాయెల్ జరిపిన దాడిలో సుప్రీం లీడర్ ఖమేనీ మృతి

సురక్షిత ప్రాంతానికి వెళ్లేందుకు ఖమేనీ నిరాకరించారని వెల్లడించిన అరాఘ్చి ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ మృతికి సంబంధించిన ఉదంతంపై ఆ దేశ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి సంచలన విషయాలను వెల్లడించారు. ఫిబ్రవరి 28న అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్తంగా - మిగతా 2 లో

## తెలంగాణను అస్థిరపరిచే రాజకీయాలకు నేను వ్యతిరేకం



- జూన్ 2న చేసిన వ్యాఖ్యలపై దుమారం రేగడంతో వివరణ
- పరస్పర గౌరవంతో ముందుకెళ్లడమే తన విధానమంటూ స్పష్టీకరణ
- ఎక్స్ వేదికగా పోస్ట్.. గతంలోని వీడియోను పంచుకున్న జనసేనాని

తెలంగాణను అస్థిరపరిచే రాజకీయాలకు తాను ఎన్నడూ మద్దతు ఇవ్వలేదని ఆంధ్రప్రదేశ్ ఉప- మిగతా 2 లో

## మీ వైఫల్యాలను కేంద్రంపై నెట్టడం సరికాదు

రేవంత్ రెడ్డిపై ధర్మపురి అర్వింద్ ఫైర్



- తెలంగాణలో దుమారం రేపుతున్న ధాన్యం కొనుగోళ్ల వ్యవహారం
- రైతుల ధాన్యం తరలించడానికి లారీలు దొరకడం లేదా అని అర్వింద్ ఫైర్
- సీఎం కేవలం విమర్శలకే పరిమితం అయ్యారని విమర్శ

తెలంగాణలో ధాన్యం కొనుగోళ్ల వ్యవహారం తీవ్ర రాజకీయ దుమారం రేపుతోంది. సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి - మిగతా 2 లో

# పాలమూరులో ప్రాజెక్టులు పూర్తి చేస్తాం

లేకుంటే చరిత్ర క్షమించదు: రేవంత్ రెడ్డి

- ఏపీతో చర్చలు జరుగుతున్నాయి ఒక్క చుక్క నీటిని కూడా వదులుకోం
- పాలమూరు ప్రాజెక్టును సందర్శించిన రేవంత్ రెడ్డి
- ఏపీతో సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యత ఇస్తామని వెల్లడి
- బీఆర్ఎస్ హయాంలో పాలమూరు జిల్లా నిర్లక్ష్యానికి గురైందని విమర్శ


2లో

పాలమూరు ప్రాజెక్టు సందర్శన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృష్ణా,

# మోదీపై పశ్చిమ దేశాల ఒత్తిడి వ్యర్థం

- ఔెవ్‌వతీఊ pressure on Modi is futile says Putin
- మోదీపై ఒత్తిడి అంతర్జాతీయ స్థిరత్వానికే విఘాతమని పుతిన్ వ్యాఖ్య
- భారత్ ఆర్థిక వృద్ధిపై ప్రశంసల జల్లు
- భారత్‌ను నమ్మకమైన భాగస్వామిగా పేర్కొన్న రష్యా
- భారత్ సొంత ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తుందని స్పష్టీకరణ


2లో

భారతదేశంతో తమకు ఉన్న వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కొనియాడారు. రష్యాతో సహకారాన్ని తగ్గించుకోవాలంటూ భారత్‌పై పశ్చిమ దేశాలు తెస్తున్న ఒత్తిళ్లు పూర్తిగా వ్యర్థమని స్పష్టం చేశారు. ఇలాంటి ప్రయత్నాలు ప్రపంచ స్థిరత్వానికే భంగం కలిగిస్తాయని హెచ్చరించారు. 'పీటీఐ' సహా పలు అంతర్జాతీయ మీడియా సంస్థలతో జరిగిన ప్రత్యేక మీడియా సమావేశంలో పుతిన్ మాట్లాడారు. ఈ సందర్భంగా భారత్ సాధిస్తున్న ఆర్థిక వృద్ధిని, అనుసరిస్తున్న స్వతంత్ర విదేశాంగ విధానాన్ని ఆయన అభినందించారు.

మోదీ నాయకత్వానికి ప్రశంసలు

ప్రపంచంలోని ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటని పుతిన్ కొనియాడారు. ప్రస్తుతం

## మొత్తానికి పది యుద్ధాలు అవుతాయేమో



- 8 యుద్ధాలు ముగించానన్న అమెరికా అధ్యక్షుడు
- రష్యా-ఉక్రెయిన్‌పై తొమ్మిదో శాంతి ప్రయత్నం చేస్తున్నానని వెల్లడి
- ఉక్రెయిన్‌కు అమెరికన్ కాంగ్రెస్ భారీ ప్యాకేజీ
- పుతిన్-జెలెన్‌స్కీల చర్చలకు ట్రంప్ మొగ్గు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అంతర్జాతీయ వేదికపై తనను తాను మరోసారి ప్రపంచ శాంతిదూతగా అభివర్ణించుకున్నారు. తన పరిపాలనా - మిగతా 2 లో

## మంత్రులకు శాఖల కేటాయింపు నా చేతుల్లో లేదు



- కర్ణాటకలో కొత్త ప్రభుత్వంలో మొదలైన విభేదాలు
- మంత్రి పదవికి రాజీనామా చేసిన సీనియర్ నేత రామలింగారెడ్డి
- బెంగళూరు అభివృద్ధి శాఖ దక్కకపోవడంతో తీవ్ర అసంతృప్తి
- ఇది అధిష్ఠానం నిర్ణయమని స్పష్టం చేసిన సీఎం డీకే శివకుమార్
- రామలింగారెడ్డితో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని వెల్లడి

కర్ణాటకలో డీకే శివకుమార్ నేతృత్వంలోని నూతన ప్రభుత్వంలో అప్పుడే అసమ్మతి సెగలు మొదలయ్యాయి. తాను ఆశించిన బెంగళూరు అభివృద్ధి శాఖ - మిగతా 2 లో

## ప్రతి ఒక్కరూ అమ్మ పేరిట ఒక మొక్క నాటాలి

ప్రపంచ పర్యావరణ దినోత్సవం వేళ పవన్ కల్యాణ్ పిలుపు



- మూలపాడులోని బటర్ ఫ్లై పార్కులో తెల్ల పొనికి మొక్కను నాటిన పవన్
- తన తల్లి అంజనా దేవికి అంకితం ఇస్తూ మొక్క నాటిన వైనం
- 2.5 కోట్ల సీడ్ బాల్స్ కార్యక్రమాన్ని ప్రారంభించిన డిప్యూటీ సీఎం

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఒక వినూత్నమైన, అర్థవంతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అటు - మిగతా 2 లో

# ఆంధ్రా రొయ్య ప్రపంచస్థాయికి వెళ్లాలి

- బ్లూ ఎకానమీకి ఆంధ్రప్రదేశ్‌ను కేంద్ర బిందువుగా తీర్చిదిద్దుతామని సీఎం చంద్రబాబు వెల్లడి
- అమరావతి నుంచి నెల్లూరు వరకు ఆక్వా కారిడార్ అభివృద్ధికి ప్రణాళిక
- భారత సముద్ర ఆహార ఎగుమతుల్లో ఏపీ వాటా 38 శాతం అని వెల్లడి
- ఆక్వా రంగ అభివృద్ధికి కేంద్రానికి పూర్తి సహకారం అందిస్తామని హామీ
- 'ఆంధ్రా ష్రింప్.. ఇండియా సీ-ఫుడ్' అనే బ్రాండ్ స్థాపించాలని పిలుపు


2లో

భవిష్యత్ అంతా బ్లూ ఎకానమీదేనని, భారతదేశ బ్లూ ఎకానమీకి ఆంధ్రప్రదేశ్‌ను కేంద్ర బిందువుగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. వికసిత్ భారత్ లక్ష్యాలను చేరుకోవడంలో ఆక్వా రంగం అత్యంత కీలక పాత్ర పోషిస్తుందని ఆయన స్పష్టం చేశారు. విశాఖపట్నంలో జరిగిన సీ-ఫుడ్ ఎగుమతుల జాతీయ వర్క్‌షాప్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆక్వా రంగ అభివృద్ధికి తన ప్రభుత్వ దార్శనికతను, భవిష్యత్ ప్రణాళికలను ఆవిష్కరించారు. భారతదేశ సముద్ర ఆహార ఉత్పత్తిలో, ఎగుమతుల్లో ఆంధ్రప్రదేశ్ ఇప్పటికే అగ్రస్థానంలో ఉందని చంద్రబాబు గణాంకాలతో వివరించారు. "దేశ మొత్తం చేపల ఉత్పత్తిలో ఏపీ వాటా 28 శాతం, రొయ్యల ఉత్పత్తిలో ఏకంగా 66 శాతం మనదే.

## ఏపీలో చిన్న న్యూక్లియర్ రియాక్టర్లు

రష్యా దిగ్గజం రోసాటమ్‌కు లోకేష్ ప్రతిపాదన



- రష్యా పర్యటనలో ఏపీకి పెట్టుబడులే లక్ష్యంగా మంత్రి నారా లోకేష్ చర్చలు
- అణు విద్యుత్, డీశాలినేషన్ ప్లాంట్ల ఏర్పాటుకు రోసాటమ్‌కు ప్రతిపాదనలు
- అల్యూమినియం ప్లాంట్లు, రిఫైనరీల ఏర్పాటుకు రుసాల్ సంస్థకు ఆహ్వానం
- ఆర్కిటిక్ సముద్ర మార్గం ద్వారా ఏపీకి వాణిజ్య అవకాశాలపై సదస్సులో ప్రసంగం
- లోకేష్ ప్రతిపాదనలను పరిశీలిస్తామని హామీ ఇచ్చిన రష్యా కంపెనీలు

ఆంధ్రప్రదేశ్‌ను పారిశ్రామికంగా, వాణిజ్యపరంగా మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లే లక్ష్యంతో రాష్ట్ర - మిగతా 2 లో

# టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు





**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జూన్ 5:** కూకట్ పల్లి నియోజకవర్గం శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్, పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం జన్మదిన వేడుకలను నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. సత్యం శ్రీరంగం పుట్టిన రోజును పురస్కరించుకొని కేపిహెచ్బి టెంపుల్ బస్ స్టాప్ లో కేపిహెచ్బి కల్చరల్, వెల్ఫేర్ & స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజేష్ శంకర్ గౌడ్ బాలాజీనగర్ డివిజన్ అధ్యక్ష్యులు కృష్ణ రాజ్ పుత్ ఆధ్వర్యంలో శ్రావణి హాస్పిటల్స్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం, పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ కల్వ సుజాత గుప్త, శ్రీరంగం ఫౌండేషన్ కో చైర్పర్సన్ శ్రీరంగం ఇందుమతి, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్ ముఖ్య అతిథిలుగా హాజరై ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి,కేకే కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కల్వ సుజాత గుప్త మాట్లాడుతూ ప్రజాసేవలో సత్యమన్న మరిన్ని విజయాలు సాధించాలని, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. బాలానగర్ డివిజన్ డివిజన్ అధ్యక్షులు మధు గౌడ్, బోయిన్ పల్లి డివిజన్ అధ్యక్షులు మల్లికార్జున్ యాదవ్, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ శేఖర్ గజానంద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాజుల మహేష్ గౌడ్, సుంకన్న, ఇమ్ము, నరేష్ ఆధ్వర్యంలలో కేక్ లు కట్ చేసి, పండ్లు పంపిణి చేసి, స్వీట్లు పంచి, అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కృష్ణ రాజ్ పుత్ ఆధ్వర్యంలో విజయ దుర్గ సెంటర్ లో పారిశుద్ద కార్మికులకు చీరల పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, సీనియర్ మహిళా నాయకురాలు స్వరూప గౌడ్, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, డివిజన్ ల మహిళా అధ్యక్షురాళ్లు గుండ జ్యోతి, విజయ లక్ష్మి, మారుతీ, పొన్నం రజిత, జోజమ్మ, భారతమ్మ,ూవీజ డైరెక్టర్ ఫణి కుమార్, అరుణ్ గౌడ్, సృంజిత్ గౌడ్, కనకయ్య ముదిరాజ్, పవన్ గాండ్ల, ఆదిత్య, సంధ్య, ప్రణతి, అరవింద, నరేష్, వెంకటేష్, అయుగేందర్, సాగర్, శ్రీశైలం, శంకర్, ఖలీమ్, విశాల్, నవీన్, ప్రశాంత్, లడ్డు, సాయి, పద్మ, శ్వేతా, జల్ల శివ, ప్రభాకర్, మల్లేష్, అమీర్, పాల్, రమేష్ గుప్త, శ్రీకాంత్, కనకరాజు యాదవ్, అరవింద్ గౌడ్, వెంకీ, శ్రీనివాస్, ఖేరా సింగ్, జ్యోతి, శ్రీను, కలికోట మహేష్, గోవింద్, పవన్, పారిశుద్ద కార్మికులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ సోదరులు, తదిరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జెలసి కొందరికి దేవుడిచ్చిన శాపం



**నిజం న్యూస్ హైదరాబాద్, జూన్ 5:**

జెలసి కొందరికి దేవుడిచ్చిన శాపం
వ్యక్తి అందాన్నో వర్చస్సునో
ప్రతిభనో పరిణతనో
ఎత్తునో ఎదుగుదలనో
చేరుకోలేని దౌర్భాగ్యం
వాడి వికల మనసును
ప్రస్ఫుటం చేస్తుంది
జెలసి వెక్కిరిస్తుంది
వెటకరిస్తుంది
మరికొందరి జెలసి గాళ్ళ
మనువుతో సకిలిస్తుంది
కాల్జారుతుంది
ఓటములు, ఆటంకాలులూ అవరోధాలూ.. ఎన్నెనారానీ..
విత్తు ధరణి ని చీల్చి
నింగికేగి ఫల మిచ్చినట్లు
ప్రతిభ కలవాడి పయనమాగదు
మూర్ఖుడి ద్యాసంతా
పెంట పురుగు సంతోషమే...
ప్రతిభతోనో పరిణితతోనో
అధిగమించాలని కాదు
కుళ్ళు తో కుమిలిలిపోతూ
వ్యర్దజీవిత లక్ష్యాలతో
తన సమయం కోల్పోవడమే
మళ్లీ పుడతావా ఏంది..?
విజేతైనా పరాజితైన
లక్షశుద్దే కారణం
విజయం పై విజేత లక్ష్యం
విజేతపై కులీనుడిలక్ష్యం
ఎన్ని కుట్రలు దాటితే
విజయం వరిస్తుందో
విజేతకు తెలిసినంత
కుత్సితుడికేం తెలుసు..?
విజేతల విజయగర్వమే
పిశాచగణాల గెలవట

కొండూరి. కోటిబాబు, హైకోర్టు అద్వకేట్, సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ, హైదరాబాద్.

## ఫతే నగర్ డివిజన్‌లోని పిట్టల బస్తీలో రూ.45 లక్షలతో నిర్మిస్తున్న కమ్మ కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తును పరిశీలించిన మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, జూన్ 5:** ఫతే నగర్ డివిజన్ పరిధిలోని పిట్టల బస్తీలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో రూ.45 లక్షల నిధులతో నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తు భవనాన్ని శుక్రవారం మాజీ కార్పొరేటర్ సతీష్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ సతీష్ గౌడ్ మాట్లాడుతూ, స్థానిక బస్తీ వాసుల కోరిక మేరకు గ్రౌండ్ ఫ్లోర్‌లో యువత కోసం ఆధునిక సౌకర్యాలతో జిమ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ జిమ్‌ను అతి త్వరలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. మొదటి అంతస్తును బస్తీలోని పేద ప్రజలు, స్థానికులు తమ శుభకార్యాలు, ఫంక్షన్లు నిర్వహించుకునేందుకు వీలుగా నిర్మిస్తున్నామని, ప్రజల అవసరాలకు అనుగుణంగా భవనాన్ని తీర్చిదిద్దుతున్నామని ఆయన పేర్కొన్నారు. కమ్యూనిటీ హాల్‌తో పాటు యువత కోసం జిమ్‌ను కూడా ఏర్పాటు చేస్తుండటంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ అభివృద్ధి పనులకు సహకరించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కి, మాజీ కార్పొరేటర్ సతీష్ గౌడ్ కి బస్తీ వాసులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జయమ్మ,బస్వరాజ్,బబ్లూ, శోభన్ బాబు,చమన్ పాల్గొన్నారు

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు లక్ష్మయ్య జన్మదిన వేడుకలు







**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, జూన్ 5:** సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, జన్మదిన కార్యక్రమాలు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ శ్రీ హేమ దుర్గాభవన్లో జరిగాయి .ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ టీపీసీసీ ఉపాధ్యక్షుడు కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని లక్ష్మయ్య చేత కేక్ కటింగ్ చేయించి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకులకు సముచిత గౌరవం ఉంటుందని,వారికి మంచి పదవుల లభించే లాగా తన వంతు కృషి చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు నాయకులకు మంచి పదవులు లభిస్తాయి అని పార్టీ కోసం ప్రతి ఒక్కరూ కష్టపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో, గాలి బాలాజీ, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, సాయిబాబా చౌదరి, ధర్మ రావు, మస్తాన్ రెడ్డి, కనకయ్య,పిడికిటి గోపాల్ చౌదరి, కామినేని వాసు, మేకల మహేష్, నసీర్, మోహన్ నాయక్, బండి సుధా, సంధ్య, కల్పన, అపర్ణ , జయలక్ష్మి, రాజేశ్వరి, ఆదిలక్ష్మి, రాజ్యలక్ష్మి, దానలక్ష్మి,రజని, నాగమణి, తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# పుప్పాలగూడలో హైడ్రా భారీ ఆపరేషన్

- 200 ఎకరాల ప్రభుత్వ భూమికి హైడ్రా ఫెన్సింగ్
- రూ. 30 వేల కోట్ల విలువైన భూమిని కాపాడిన హైడ్రా
- హైకోర్టు తీర్పు మేరకు హైడ్రా రక్షణ చర్యలు
- 250 కోట్ల సంవత్సరాల చరిత్రను కాపాడిన హైడ్రా
- ప్రపంచ పర్యావరణ దినోత్సవానికి హైడ్రా నీరాజనం



**నిజం న్యూస్ హైదరాబాద్, జూన్, 5:** ప్రపంచ పర్యావరణ దినోత్సవం రోజు హైడ్రా భారీ ఆపరేషన్ నిర్వహించింది. ప్రకృతిని పరిరక్షిస్తూ చారిత్ర రాళ్ల గుట్టలతో పాటు.. అతి పురాతన రాతి గుహలు, వాటి మధ్యన ఉన్న చెట్టూ.., చేమను హైడ్రా కాపాడింది. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం పుప్పాలగూడ - ఖాజాగూడ సరిహద్దుల్లో శుక్రవారం 198 ఎకరాల ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడింది. ఇందులో 250 కోట్ల సంవత్సరాల చారిత్రక రాళ్ల గుట్టలు కూడా ఉన్నాయి. గతంలో రాష్ట్ర ప్రభుత్వం హెచ్ ఎం డీ ఏకు కేటాయించిన 200ల ఎకరాలు కూడా ఉన్నాయి. చారిత్రక గుట్టలను కాపాడాలని కోరుతూ దశాబ్దాలుగా సొసైటీ టూ సేవ్ రాక్స్ ప్రతినిధులు పోరాడుతున్నారు. హైకోర్టును కూడా వీరు ఆశ్రయించారు. ఈ మేరకు రాతి గుట్టలతో పాటు.. ప్రభుత్వ భూమిని కాపాడాలని 2019లో మున్సిపల్, రెవెన్యూ శాఖలకు హైకోర్టు ఆదేశించింది. హద్దులు గుర్తించి ఫెన్సింగ్ వేయడం జాప్యం కావడంతో కబ్జాలకు ఆస్కారం ఇచ్చినట్టయ్యింది. ఇదే విషయాన్ని సొసైటీ టూ సేవ్ రాక్స్ ప్రతినిధులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ క్షేత్రస్థాయిలో గతంలోనే పరిశీలించారు. రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులతో కలిసి హైడ్రా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వ భూమిగా నిర్ధారించుకుని శుక్రవారం ఫెన్సింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ భూమి విలువ రూ. 30వేల కోట్లు వరకూ ఉంటుందని అంచనా.

### రెవెన్యూ రికారక్డుల మేరకు..

సర్వే నంబరు 452/1 లో 174 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. అలాగే 454/1 సర్వే నంబరులో 119.05 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. మొత్తం 293.05 ఎకరాలు కాగా.. ఇందులో 263.05 ఎకరాలను గతంలో రాష్ట్ర ప్రభుత్వం హెచ్ ఎండీఏకు కేటాయించింది. రెండు గ్రామాల మధ్య ఓవర్‌ల్యాప్ ఇష్యూలతో 63.05 ఎకరాలు ప్రైవేటు వ్యక్తులకు చెందినదిగా రెవెన్యూ



అధికారులు గుర్తించారు. దీంతో హెచ్ ఎం డీఏకు 200ల ఎకరాలు మాత్రమే మిగిలాయి. ఇవే చారిత్రక గుట్టల ప్రాంతంలో వివిధ దేవాలయాలకు 5 ఎకరాలు కేటాయించగా.. దర్గాకు 5 ఎకరాలు అప్పజెప్పినట్టు రెవెన్యూ రికార్డులు చెబుతున్నాయి. ఇలా ఎవరికి కేటాయించిన భూములు పోగా.. 200 ఎకరాల హెచ్ ఎం డీ ఏ భూమిని హైడ్రా శుక్రవారం కాపాడింది. సొసైటీ టూ సేవ్ రాక్స్ ప్రతినిధులు కోరిన విధంగా అక్కడ చారిత్రక బండ రాళ్లను కూడా హైడ్రా కాపాడినట్టయ్యింది. మంచి వ్యూ పాయింట్‌తో ..ఎంతో ఎత్తుగా.. సహజ సిద్ధంగా ఉన్న గుట్టలను, 250 కోట్ల సంవత్సరాల చరిత్ర గల కొండలను కాపాడి ప్రకృతిని పరిరక్షించారంటూ రాక్ సొసైటీ ప్రతినిధులు హైడ్రాను కొనియాడారు. రాళ్ల గుట్టలతో పాటు పలు ఆలయాలున్న చారిత్రక స్థలంలో అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా కాపాడిన హైడ్రా కు ప్రజలతో పాటు భక్తులు, పర్యావరణ ప్రేమికులు అభినందనలు తెలిపారు. దశాబ్దాల సమస్యను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం చూపిన చొరవను అభినందించారు. ఈ గుట్టలను ఆనుకుని ఉన్న భగీరథమ్మ చెరువును కూడా హైడ్రా పునరుద్ధరిస్తోంది. ఒక పక్క ఎత్తైన కొండ.. దిగువ భాగంలో ఉన్న భగీరథమ్మ చెరువు సిద్ధమైతే.. ప్రముఖ పర్యాటక ప్రాంతంగా విరాజిల్లుతుందని పలువురు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## AP టెట్ షెడ్యూల్ విడుదల



**నిజం న్యూస్ ఆంధ్రప్రదేశ్, జూన్ 5:** AP టెట్-2026 షెడ్యూల్ను మంత్రి లోకేశ్ విడుదల చేశారు. ఈ నెల 5వ తేదీ నోటిఫికేషన్ ఇవ్వనున్నట్లు చెప్పారు. ఆ రోజు నుంచి జులై 5వ తేదీ వరకు అప్లై చేసుకోవచ్చని వెల్లడించారు. జులై 25 నుంచి హాల్ టికెట్లు రిలీజ్ చేస్తామన్నారు. ఆగస్టు 5 - 21వ తేదీ వరకు పరీక్ష నిర్వహిస్తామని చెప్పారు. సెప్టెంబర్ 15వ తేదీ ఫలితాలు వెల్లడిస్తామని ట్వీట్ చేశారు. ఇక 2026 అక్టోబరులో ణూజ నోటిఫికేషన్ విడుదల చేస్తామని ప్రకటించారు.

## పత్రికా విలేకర్ల క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణకు సమన్వయ సమావేశం






**నిజం న్యూస్ సైబరాబాద్, జూన్ 5:** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న పత్రికా విలేకర్ల క్రికెట్ టోర్నమెంట్‌కు సంబంధించిన జట్ల ఫిక్చర్స్, మ్యాచ్ షెడ్యూల్ ఖరారు కార్యక్రమం శుక్రవారం సైబరాబాద్ సీపీ కార్యాలయంలోని మినీ హాల్‌లో జరిగింది. సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి వివిధ ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలకు చెందిన రిపోర్టర్లు, జట్ల కెప్టెన్లు ప్రతినిధులు హాజరయ్యారు. పత్రికా విలేకర్ల లో క్రీడా స్ఫూర్తి, పరస్పర స్నేహభావం మరియు ఐక్యతను పెంపొందించే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్‌లో పాల్గొనే 10 జట్లకు సంబంధించిన డ్రా నిర్వహించి మ్యాచ్‌ల ఫిక్చర్స్‌ను ఖరారు చేశారు. పోటీలను నాకౌట్ విధానంలో నిర్వహించనున్న నేపథ్యంలో జట్లకు బైలు కూడా నిర్ణయించారు. ఈ సందర్భంగా జట్ల కూర్పు, ఆటగాళ్ల జాబితా, జెర్సీ లోయర్ సైజులు, డ్రెస్ కలర్స్, మ్యాచ్‌ల నిర్వహణ సమయాలు, గ్రౌండ్ ఏర్పాట్లు, అంపైరింగ్ తదితర అంశాలపై చర్చించారు. టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు మీడియా ప్రతినిధుల నుంచి పలు సూచనలు స్వీకరించారు. ఈ సమావేశంలో మ్యాచ్‌ల కోసం ఉపయోగించే బాల్, జట్ల డ్రెస్ కలర్స్, పోటీల నిర్వహణకు సంబంధించిన ఇతర అంశాలపై కూడా చర్చించారు. మీడియా ప్రతినిధులు పోలీసు శాఖ మధ్య సత్సంబంధాలను మరింత బలోపేతం చేయడంతో పాటు రిపోర్టర్లలో క్రీడా స్ఫూర్తిని ప్రోత్సహించే వేదికగా ఈ క్రికెట్ టోర్నమెంట్ నిలవనుందని డీసీపీ సంజీవ్ తెలిపారు.

**సీఏఆర్ డీసీపీ సంజీవ్, PH:- 8712663033.**

## ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా బరువు తగ్గడంలేదా.. తేనెను ఇలా వాడితే.. ఈజీగా తగ్గిపోతారు..!







మారిన ఆహారపు అలవాట్లు, అస్తవ్యస్థమైన జీవనశైలి కారణంగా ఈ మధ్య కాలంలో చాలా మంది అధిక బరువు, ఊబకాయం సమస్యతో బాధపడుతున్నారు. ముఖ్యంగా ఆహారపు అలవాట్ల కారణంగానే ఎక్కువ మంది అధిక బరువు, బెల్లీ ఫ్యాట్ సమస్యలను ఎదుర్కొవాల్సి వస్తుంది. అయితే, బరువు తగ్గడానికి చాలా మంది రకరకాల ప్రయత్నాలు చేస్తున్నారు. కొందరు ఆహారంలో మార్పులు చేసుకుంటే.. మరికొందరు ఎక్సర్ సైజులు, జిమ్‌ల చుట్టూ తిరుగుతున్నారు. అయితే, చాలా మందిలో ఎక్కువ మార్పు కనిపించడం లేదు. ఎన్ని ప్రయత్నాలు చేసినా బరువు తగ్గలేకపోతున్నారు. అలాంటి వారికి కొన్ని ఇంటి చిట్కాలు అద్భుత మేలు చేస్తాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. బరువు తగ్గాలనే ప్రయత్నంలో ఉన్నవారు తేనె తీసుకోవడం వల్ల బరువు ఈజీగా తగ్గుతారని అంటున్నారు. అదేలాగో ఇక్కడ తెలుసుకుందాం...

తేనెలో విటమిన్స్, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉంటాయి. బరువుని కంట్రోల్ చేసుకోవాలనుకునే వారికి ప్రాసెస్డ్ షుగర్ కంటే తేనె బెస్ట్ ఆప్షన్ అంటున్నారు ఆరోగ్య నిపుణులు. తేనెలోని గుణాలు శరీరానికి చాలా మంచివి. నీరసంగా ఉన్నప్పుడు ఒక టీ స్పూన్ తేనె తింటే చాలు సమస్య ఇట్టే తగ్గిపోతుందని నిపుణులు చెబుతున్నారను. అందుకకు దీనిని నేచురల్ ఎనర్జీ బూస్టర్ అంటారు.

తేనెని తీసుకుంటే మెటబాలిజం పెరుగుతుంది. దీని వల్ల జీర్ణశక్తి సరిగ్గా పెరిగి మనం తీసుకున్న ఆహారాన్ని బాడీ సరిగ్గా అబ్జార్బ్ చేసుకుంటుంది. దీంతో పోషకాలు అందుతాయి. బరువు కూడా తగ్గుతారు. తేనె తీసుకోవడం వల్ల అధిక క్యాలరీలు కలిగిన స్వీట్లపై కోరికలు తగ్గుతాయి. తేనెలో ఉండే కార్బోహైడ్రేట్లు త్వరిత శక్తిని అందజేస్తాయి.

ప్రతిరోజూ గోరు వెచ్చని నీటిలో తేనె వేసుకోవాలి. జీవక్రియను మెరుగ్గా చేసేందుకు తేనెని ఖాళీ కడుపుతో గోరువెచ్చని నీటిలో కలిపి తీసుకోవచ్చు. దీనిని తీసుకోవడం వల్ల ఆకలి, ఎక్కువగా తినాలన్న కోరికలను తగ్గిస్తుంది. ఇది కేలరీలు తీసుకోకుండా చూస్తుంది.

తేనె తీసుకుంటే జీర్ణ వ్యవస్థ క్లీన్ అవుతుంది. ఇది నేచురల్ ప్రోబయోటిక్‌గా పనిచేస్తుంది. దీంతో బాడీ నుండి టాక్సిన్స్ బయటికెళ్ళిపోతాయి. దీంతో బరువు తగ్గడమే కాదు.. మన బాడీలో వ్యాధికారకాలన్నీ బయటికి వెళ్తాయి. ప్రతిరోజూ గోరు వెచ్చని నీటిలో తేనె వేసుకుని తీసుకోవటం వల్ల బరువు తగ్గుతారు.

తేనె తీసుకోవడం వల్ల జీర్ణ ఆరోగ్యానికి కూడా మంచిది. తిన్న తర్వాత గోరువెచ్చని నీటిలో నిమ్మరసం, తేనె వేసుకుని తీసుకోవటం వల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. కొన్ని అధ్యయనాల ప్రకారం, ఒక గ్లాసు గోరు వెచ్చని పాలలో తేనెను కలిపి తీసుకోవటం వల్ల వేగంగా బరువు తగ్గడంలో సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు.

## గండిపేట ప్రభుత్వ భూమి కబ్జా కుట్ర కేసులో ప్రధాన నిందితుడు బొల్లా బ్రహ్మనాయుడు అరెస్ట్

**నిజం న్యూస్ హైదరాబాద్, జూన్ 5:** క్రైమ్ నెం. 990/2026 -- నార్సింగి పోలీస్ స్టేషన్ గండిపేట మండలంలోని సర్వే నెం.18లో ఉన్న సుమారు 10 ఎకరాల విలువైన ప్రభుత్వ భూమిని అక్రమంగా స్వాధీనం చేసుకొని రెగ్యులరైజేషన్ చేయించుకునేందుకు నకిలీ ప్రభుత్వ ఉత్తర్వులు (ఖీుఎవ +ాం), తప్పుడు రెవెన్యూ రికార్డులు మరియు ఇతర నకిలీ పత్రాలు సృష్టించినట్లు గండిపేట తహసీల్దార్ శ్రీ ఎన్. శ్రీనివాస్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు, తేదీ 23-05-2026న నార్సింగి పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెం.990/2026 కింద కేసు నమోదు చేసారు. కేసు దర్యాప్తులో భాగంగా నార్సింగి పోలీసులు మరియు సైబరాబాద్ ఈవోడబ్ల్యూ పోలీసులు ఇప్పటివరకు పలువురు నిందితులను అరెస్ట్ చేశారు. వీరిలో నిమ్మల కుటుంబ సభ్యులు, రాధాకృష్ణ అతని డ్రైవర్ ప్రభీన్ కుమార్ ఉన్నారు. అరెస్టు చేసిన నిందితులను గౌరవ న్యాయస్థానం ముందు హాజరుపరచగా, తదుపరి దర్యాప్తు నిమిత్తం పోలీస్ కస్టడీ మంజూరు చేయబడింది. దర్యాప్తులో సేకరించిన ఆధారాల ప్రకారం, బొల్లా బ్రహ్మనాయుడు, బొల్లా రమేష్, రాధాకృష్ణ నిమ్మల కుటుంబ సభ్యులు పరస్పర కుట్ర పన్ని ప్రభుత్వ భూమిని అక్రమంగా స్వాధీనం చేసుకునేందుకు నకిలీ ప్రభుత్వ ఉత్తర్వులు, తప్పుడు అధికారిక పత్రాలు నకిలీ రికార్డులు సృష్టించినట్లు వెల్లడైంది. దర్యాప్తులో వెలుగులోకి వచ్చిన వివరాల ప్రకారం, ఈ కుట్రలో భాగంగా బొల్లా బ్రహ్మనాయుడు



సుమారు రూ.12 కోట్ల మేర ఆర్థిక లావాదేవీలు జరిపినట్లు గుర్తించారు. అందులో నిమ్మల కుటుంబ సభ్యులకు రూ.4 కోట్లు, ఇప్పటికే అరెస్టైన నిందితుడు రాధాకృష్ణకు రూ.4 కోట్లు, ఇతర సంబంధిత వ్యక్తులకు మరో రూ.4 కోట్లు చెల్లించినట్లు దర్యాప్తులో తేలింది. ఈ నిధులను నకిలీ జీవోలు, నకిలీ ప్రభుత్వ అనుమతులు తప్పుడు పత్రాల తయారీ ద్వారా భూమిపై అక్రమ హక్కులు సృష్టించేందుకు వినియోగించినట్లు గుర్తించారు. అరెస్టుకు ముందు బొల్లా బ్రహ్మనాయుడు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించగా, కేసు తీవ్రత, దర్యాప్తు దశ మరియు ప్రాథమిక ఆధారాలను పరిగణనలోకి తీసుకున్న గౌరవ హైకోర్టు అతని బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించింది. అనంతరం నార్సింగి పోలీసులు, సైబరాబాద్ ఈవోడబ్ల్యూ పోలీసులు సంయుక్తంగా చేపట్టిన చర్యల్లో భాగంగా పరారీలో ఉన్న ప్రధాన నిందితుడు బొల్లా బ్రహ్మనాయుడిని తమిళనాడులోని కాంచీపురం ప్రాంతంలో గుర్తించి ఈరోజు అరెస్ట్ చేశారు. ప్రస్తుతం బొల్లా బ్రహ్మనాయుడు పోలీసుల అదుపులో ఉండగా, చట్టపరమైన ప్రక్రియ ప్రకారం గౌరవ న్యాయస్థానం ముందు హాజరుపరచనున్నారు. కేసుకు సంబంధించిన ఆర్థిక లావాదేవీలు, నకిలీ పత్రాల తయారీ, ప్రభుత్వ అధికారుల పేర్ల సంతకాల దుర్వినియోగం, అలాగే కుట్రలో పాల్గొన్న ఇతర వ్యక్తుల పాత్రలపై దర్యాప్తు కొనసాగుతోంది.

## అన్ని రోగాలకు ఒక్కటే మందు.. 30 రోజులు తాగి చూడండి.. ఆ తర్వాత




బాడీలో మెటబాలిజం పెరుగుతుంది. దీంతో మలబద్ధకం సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ జ్యూస్ తాగడం వల్ల చర్మం, శిరోజాలు ఆరోగ్యంగా ఉంటాయి. ఈ జ్యూస్‌లో ఉండే విటమిన్లు, మినరల్స్ చర్మం సాగే గుణాన్ని ప్రోత్సహిస్తాయి. దీంతో వయస్సు మీద పడడం వల్ల వచ్చే వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. దీంతోపాటు జుట్టు నల్లగా మారుతుంది. క్రమం తప్పకుండా ఏబీసీ జ్యూస్ తాగుతూ ఉండటం వల్ల యవ్వనంగా కనిపిస్తారు. యాపిల్, బీట్ రూట్, క్యారెట్ కలిపి చేసే దాన్నే ఏబీసీ జ్యూస్ అంటారు. ప్రతిరోజూ ఈ జ్యూస్ తాగితే అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. రోజూ ఏబీసీ జ్యూస్ ను తాగితే రోగ నిరోధక శక్తి స్థాయిలు అమాంతం పెరుగుతాయి. అలాగే శరీరంలో యాంటీ ఆక్సిడెంట్ల నిల్వ పెరుగుతుంది. ఈ మూడింటితో చేసే జ్యూస్ లో యాంటీ-ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలోని ఫ్రీ-రాడికల్స్‌తో పోరాడి ఆక్సీకరణ ఒత్తిడిని నియంత్రిస్తాయి. ఈ జ్యూస్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. జీర్ణ సంబంధ సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. ఏబీసీ జ్యూస్ తీసుకోవటం వల్ల శరీరంలో తెల్ల రక్త కణాలు ఉత్పత్తి కూడా పెరుగుతుంది. రోగ నిరోధక వ్యవస్థ బలపడుతుంది. ఈ జ్యూస్ చర్మానికి ఎన్నో ప్రయోజనాలను అందిస్తాయి. చర్మానికి సహజమైన రంగును ఇస్తాయి. చర్మంలో ఉన్న టాక్సిన్స్, మురికిని వదిలేస్తాయి. ఫలితంగా చర్మం కాంతివంతంగా మారుతుంది.

బరువు తగ్గాలనుకునే వారికి ఏబీసీ జ్యూస్ ఎంతో మేలు చేస్తుంది. దీనిలోని ఫైబర్ లక్షణాలు రోజంతా మిమ్మల్ని తక్కువ ఆహారం తినేలా చేస్తాయి. ఫలితంగా బరువు నియంత్రణలో ఉంటుంది. ఈ జ్యూస్ తాగడం వల్ల కంటి ఆరోగ్యం మెరుగు పడుతుంది. తీవ్రమైన అలసట, నీరసం ఉన్నవారు ఈ జ్యూస్‌ను తాగితే శక్తి లభిస్తుంది. ఉత్సాహంగా మారుతారు. యాక్టివ్‌గా పనిచేస్తారు. బాడీలో మెటబాలిజం పెరుగుతుంది. దీంతో మలబద్ధకం సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ జ్యూస్ తాగడం వల్ల చర్మం, శిరోజాలు ఆరోగ్యంగా ఉంటాయి. ఈ జ్యూస్‌లో ఉండే విటమిన్లు, మినరల్స్ చర్మం సాగే గుణాన్ని ప్రోత్సహిస్తాయి. దీంతో వయస్సు మీద పడడం వల్ల వచ్చే వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. దీంతోపాటు జుట్టు నల్లగా మారుతుంది. క్రమం తప్పకుండా ఏబీసీ జ్యూస్ తాగుతూ ఉండటం వల్ల యవ్వనంగా కనిపిస్తారు.

### అలోవీరాతో అద్భుత ప్రయోజనాలు..
## ఈ విషయాలు తప్పక తెలుసుకోండి..



అలోవీరా ఆంత్రాక్వినోన్స్ సమ్మేళనాలను కలిగి ఉంటుంది. ఇవి మలబద్ధకానికి ప్రకృతి ఔషధంగా పనిచేస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అలోవీరాతో మీ జుట్టు మెరుస్తూ, స్మూత్‌గా మారిపోతుంది. జుట్టు రాలిపోయేవారు ఇలా చేయడం వల్ల మంచి ఫలితాలుంటాయి. కడుపులోని కొవ్వు, చెడు పదార్థాలు, పేగులకు అంటుకుపోయే ఆయిల్ వంటివన్నీ మొత్తం క్లీన్ అయిపోతాయి. ఉత్తి జ్యూస్ తాగలేమనుకునేవారు అందులో కాస్త నిమ్మరసం, తేనె లాంటివి కలుపుకుంటే సరి అలోవీరాతో అనేక ప్రయోజనాలు ఉంటాయి. చర్మ సమస్యలతో పాటు డయోబెటిస్ రోగులకు అలోవీరా అద్భుతంగా పని చేస్తుంది. జిడ్డు చర్మంతో చాలా మంది ఇబ్బందిపడుతుంటారు. ఇలాంటి వారు కలబంద ఆకుని నీళ్లలో కాసేపు మరిగించి దాన్ని పేస్ట్‌లాగా వాడుకోవచ్చు. ఇలాంటి ఫేస్ మాస్క్‌తో మంచి ఫలితం ఉంటుంది. ముఖంలో ట్యాన్ సమస్యకు కూడా అలోవీరాతో చెక్ పెట్టొచ్చు. అలోవీరా గుజ్జును నిమ్మరసం, పసుపు వేసి బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమంతో ట్యాన్ సమస్య తగ్గుతుంది. అలోవీరాను పచ్చిగా లేదా జ్యూస్ గా కూడా తీసుకోవచ్చు. ఫలితంగా చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంటాయని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. అలోవీరా జ్యూస్ ద్వారా విటమిన్ సి పుష్కలంగా లభిస్తుంది. మంచి ఆరోగ్య ఫలితాలు అందుతాయి. కడుపులోని కొవ్వు, చెడు పదార్థాలు, పేగులకు అంటుకుపోయే ఆయిల్ వంటివన్నీ మొత్తం క్లీన్ అయిపోతాయి. ఉత్తి జ్యూస్ తాగలేమనుకునేవారు అందులో కాస్త నిమ్మరసం, తేనె లాంటివి కలుపుకుంటే సరి. గుండె సంబధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంతో పాటు రోగనిరోధక వ్యవస్థ పనితీరును మెరుగుపరచడంలోనూ అలోవీరా జ్యూస్ అద్భుత మేలు చేస్తుంది. అలోవీరా ఆంత్రాక్వినోన్స్ సమ్మేళనాలను కలిగి ఉంటుంది. ఇవి మలబద్ధకానికి ప్రకృతి ఔషధంగా పనిచేస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అలోవెరా గుజ్జునూ.. కొబ్బరి నూనెతో కలిపి తలకు పట్టిస్తే మంచి మేలు చేస్తుంది. దీంతో జుట్టు రిపేర్ అవుతుంది. చుండ్రు వదిలిపోతుంది. తలలోని మృత కణాలు తొలగిపోతాయి. మీ జుట్టు మెరుస్తూ, స్మూత్‌గా మారిపోతుంది. జుట్టు రాలిపోయేవారు ఇలా చేయడం వల్ల మంచి ఫలితాలుంటాయి. కడుపులోని కొవ్వు, చెడు పదార్థాలు, పేగులకు అంటుకుపోయే ఆయిల్ వంటివన్నీ మొత్తం క్లీన్ అయిపోతాయి. ఉత్తి జ్యూస్ తాగలేమనుకునేవారు అందులో కాస్త నిమ్మరసం, తేనె లాంటివి కలుపుకుంటే సరి

### ప్రెగ్నెన్సీ సమయంలో ప్రయాణిస్తున్నారా?
## ఈ విషయం తప్పక తెలుసుకోండి..



గర్భిణీలు ప్రయాణాల సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. ఎందుకంటే ఈ సమయంలో వారి ఆరోగ్యం చాలా సున్నితంగా ఉంటుంది. గర్భధారణ సమయంలో సాధారణంగానే చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు తలెత్తుతూ ఉంటాయి. గర్భిణీలు ఈ సమయంలో తల్లి, బిడ్డ ఆరోగ్యం కోసం చాలా జాగ్రత్తగా ఉండాలని.. మనలో చాలా మందికి ట్రావెలింగ్ చాలా సరదా. అయితే అన్ని సమయాల్లో ఆ అలవాటు ఆనందాన్ని నింపదు. ముఖ్యంగా గర్భిణీలు ప్రయాణాల సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. ఎందుకంటే ఈ సమయంలో వారి ఆరోగ్యం చాలా సున్నితంగా ఉంటుంది. గర్భధారణ సమయంలో సాధారణంగానే చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు తలెత్తుతూ ఉంటాయి. గర్భిణీలు ఈ సమయంలో తల్లి, బిడ్డ ఆరోగ్యం కోసం చాలా జాగ్రత్తగా ఉండాలని అందుకే వైద్యులు పదే పదే సూచిస్తుంటారు. అయితే ప్రెగ్నెన్సి సమయంలో ప్రయాణించాలంటే అమ్మాయిలు కొన్ని విషయాల్లో జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే చిన్న నిర్లక్ష్యం కొన్నిసార్లు తీవ్రమైన పరిణామాలకు దారి తీస్తుంది. అందువల్ల గర్భిణీ సుదీర్ఘ ప్రయాణానికి వెళ్లే ముందు ఈ కింది జాగ్రత్తలు తప్పక తీసుకోవాలి. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం..

**వైద్యుడిని సంప్రదించాలి**

ప్రెగ్నెన్సి సమయంలో అమ్మాయిలు దూర ప్రయాణాలు చేసే ముందు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం చాలా ముఖ్యం. ముఖ్యంగా వారికి ఏవైనా దీర్ఘకాలిక వ్యాధులు ఉంటే లేదా రోజూ మందులు వాడుతుంటే.. ఇలాంటి వారు తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలి. తనిఖీ తర్వాత డాక్టర్ మీకు సరైన సలహా ఇస్తారు.

**ఆహారంపై శ్రద్ధ**

గర్భిణీలు ప్రయాణాలలో జంక్ ఫుడ్, వేయించిన, కారంగా ఉండే ఆహారాన్ని తినకూడదు. అలాంటి ఆహారాన్ని తినడం వల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయి. అందువల్ల ఆరోగ్యకరమైన ఆహారంతో పాటు శుభ్రమైన నీళ్లు తాగాలి. అలాగే వీలైనంత వరకు కారంగా ఉండే ఆహారాన్ని తినకుండా నిరోధించాలి. ప్రయాణ సమయంలో అలసట చాలా సాధారణం. ముఖ్యంగా గర్భిణీలు సులువుగా అలసి పోతారు. కాబట్టి ఈ సమయంలో విశ్రాంతి తీసుకోవడం చాలా ముఖ్యం. అలాగే తగినంత నిద్ర కూడా అవసరం. అలసట, నిద్ర లేకపోవడం మీ రోగనిరోధక శక్తిని బలహీనపరుస్తుంది. నిద్ర లేకపోవడం అలసట, ఒత్తిడికి దారితీస్తుంది. కాబట్టి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి తగినంత విశ్రాంతి తీసుకోవడం చాలా ముఖ్యం.

## ఎంఎంటీఎస్ ఉచిత ప్రయాణం ప్రతిపాదనను తిరస్కరించిన రైల్వే బోర్డు



**నిజం న్యూస్ హైదరాబాద్, జూన్ 5:** ఇప్పటికే భారీ నష్టాల్లో ఉన్నామని, రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలు కూడా చెల్లించలేదని ప్రభుత్వానికి లేఖ రాసిన రైల్వేబోర్డు జూన్ 2వ తేదీ నుండి ఎంఎంటీఎస్ రైళ్లలో ఉచిత ప్రయాణం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనను తిరస్కరించిన రైల్వే బోర్డు అధికారులు ఒక్క ఏడాదిలో దాదాపు రూ.160 కోట్ల నష్టం వచ్చిందని, పైగా ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.490 కోట్ల బకాయిలు కూడా చెల్లించలేదని తెలిపిన రైల్వే అధికారులు ఉచిత ప్రయాణం కల్పిస్తే వచ్చే నష్టాలు మొత్తం ప్రభుత్వం భరిస్తుందని హామీ ఇస్తేనే ఈ ప్రతిపాదనకు అంగీకరిస్తామని స్పష్టీకరణ

## ముఖ్యమంత్రి రేవంత్ పర్యటనను జయప్రదం చేయండి
### టిపిసిసి ఉపాధ్యక్షుడు కమ్మ కార్పొరేషన్ చైర్మన్: బండి రమేష్



**నిజం న్యూస్ సైబరాబాద్, జూన్ 5:** ఈ నెల 8వ తేదీన సాయంత్రం 5:00 గంటలకు మియాపూర్‌లో రూ.161 కోట్ల వ్యయంతో నిర్మించనున్న సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కార్యాలయ భవన నిర్మాణానికి భూమిపూజతో పాటు పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమానికి తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హాజరుకానున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను బండి రమేష్ జిల్లా కాంగ్రెస్ నాయకులతో కలిసి శుక్రవారం మియాపూర్‌లోని స్థలాన్ని పరిశీలించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరేకపుడి గాంధీ, రాష్ట్ర కార్పోరేషన్ ఛైర్మన్ చల్ల నర్సింహా రెడ్డి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కోలన్ హనుమంత్ రెడ్డి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జగదీశ్వర్ టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కార్యాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

Ho no:LIG-32,, Ph No:- 9247842354, 9059207979,near water tank, Bharat Nagar colony, moos-apet, Hyderabad, pin code 500018.